# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం 11.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## విద్యా సంస్కరణ అలజడి

- కమిటీలు మూడు
- తలో మాట - తలో తీరు
- అంతా గందరగోళం


2వ



# పార్టీ మార్పు ఖాయమేనా?

## అవమానాలు ఇంకెంతకాలం భరించాలి?

- కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలా? వద్దా అన్న నిర్ణయం త్వరలో చెబుతా
- పార్టీ మార్పుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- కార్యకర్తలకు సంప్రదించి మీడియా ద్వారానే వెల్లడిస్తా
- పార్టీ మార్పు ప్రచారంపై జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు!




**జగిత్యాల, మార్చి 10:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మార్పుపై పలు కీలక వ్యాఖ్యలు చేయడంతో జగిత్యాలలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై పునరాలోచనలో ఉన్నానని, అవమానాలు ఇంకెంత కాలం భరించాలని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సమయం, సందర్భం వచ్చినపుడు నిర్ణయం తీసుకుంటానని, మంగళవారం జగిత్యాల కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఇటీవల పార్టీ మారుతున్నారన్న ప్రచారంపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఏ అంశమైనా మీకు తెలియకుండా జరగదు, మున్సిపల్ ఎన్నికల ఫలితాల రోజే ఇక్కడ పరిస్థితి గురించి చెప్పాను, భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలా? వద్దా అన్న నిర్ణయం త్వరలో చెబుతా అన్నారు.పార్టీ మార్పుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా, కార్యకర్తలకు సంప్రదించి మీడియా ద్వారానే వెల్లడిస్తానని అన్నారు. ఇదిలా ఉంటే.. గత కొంత కాలంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ (బీఆర్ఎస్ నుంచి వచ్చినవారు)కు ప్రాధాన్యత ఇవ్వడం, మున్సిపల్ ఎన్నికల పరిణామాలపై జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తనను సంప్రదించారని వార్తలు వచ్చిన నేపథ్యంలో, ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల భవిత వ్యం రేపటితో తేలిపోనుంది. వీరిద్దరిపై నమోదైన అనర్హత పిటిష న్లపై స్పీకర్ ప్రసాద్ కుమార్ తీర్పు వెలువరిం చనున్నారు. నేటి (బుధ వారం) ఉద యం 10 గంటలకు ఈ ఇద్దరి అన ర్హతపై ఆయన తీర్పును ప్రకటించనున్నారు.

# దానం,కడియంల భవితవ్యం తేలేది నేడే

## అనర్హత పిటిషన్లపై 10 గంటలకు స్పీకర్ తీర్పు



**హైదరాబాద్:** బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల భవిత వ్యం రేపటితో తేలిపోనుంది. వీరిద్దరిపై నమోదైన అనర్హత పిటిష న్లపై స్పీకర్ ప్రసాద్ కుమార్ తీర్పు వెలువరిం చనున్నారు. నేటి (బుధ వారం) ఉద యం 10 గంటలకు ఈ ఇద్దరి అన ర్హతపై ఆయన తీర్పును ప్రకటించను న్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలుపొందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై అనర్హత పిటి షన్లపై స్పీకర్ తీర్పు వెలువడాల్సి ఉంది. బుధవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ తీర్పును బట్టి దానం, కడియం వీరిద్దరి భవితవ్యం నిర్ణయం కానుంది. ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు పిటిషన్ వేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కారు గుర్తు తో పోటీచేసిన కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడాన్ని ప్రశ్నిస్తూ కుత్బు ల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అనర్హత పిటిషన్ ఫైల్ చేశారు. ఈ నెల 12వ తేదీన ఎమ్మెల్యే అనర్హత పిటిషనపై సుప్రీం కోర్టులో విచారణ జరుగనుంది.


# 13న రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. ఈ నెల 13న రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ప్రతి ఏటా మూడు దఫాలుగా రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ ఏడాది మొత్తం రూ. 19వేల కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి.



## న్యాయ పాఠంపై వివాదం..

### ఎన్సీఈఆర్టీ క్షమాపణలు




**హైదరాబాద్, మార్చి 10 :** పాఠ్యపుస్తకాల్లో న్యాయ వ్యవస్థపై వివాదాస్పద పాఠం వివాదం నేపథ్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) వెనక్కి తగ్గింది. మంగళవారం బహిరంగ క్షమాణలు చెప్పింది. ఎన్సీఈఆర్టీ డైరెక్టర్, సభ్యులంతా బేషరతుగా క్షమాపణలు కోరారు. అంతే కాకుండా వివాదాస్పద పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరిస్తున్నట్లు ఎన్సీఈఆర్టీ వెల్లడించింది. ఎన్సీఈఆర్టీ ఇటీవల ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ ఇండియా అండ్ బియాండ్ పేరుతో 8వ తరగతి సాంఘిక శాస్త్రం పార్ట్ -2 పాఠ్యపు స్తకాన్ని ప్రచురించింది. దీంట్లో న్యాయ వ్యవస్థలో కొంత అవినీతి ఉందని, భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది.

# ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు

- ఎల్పీజీపై ఆందోళన వేళ.. కేంద్రం కీలక నిర్ణయం
- ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదు
- ప్రధాని మోదీ

**ఢిల్లీ:** ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు.అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు 25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి.ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్,



నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి.

## అర్ష్‌దీప్‌నకు జరిమానా



**దుబాయ్ :** ఇటీవల అహ్మదాబాద్‌లో ముగిసిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్‌పైకి బంతిని విసిరి దురుసుగా ప్రవర్తించిన భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు ఐసీసీ షాకిచ్చింది. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా వేసింది.




# విద్యా సంస్కరణల అలజడి

- కమిటీలు మూడు
- తలో మాట - తలో తీరు
- అంతా గందరగోళం

**విద్యను** కొత్తపుంతలు తొక్కించాలని ఆకునూరి మురళి నేతృత్వంలో విద్యా కమిషన్ ఏర్పాటు ఒకవైపు జరుగగా, తెలంగాణ నూతన విద్యా విధానం పేరిట మరో కమిటీ ఏర్పాటయింది. దీనిలోని ఒక ఉప కమిటీ ఆకునూరి మురళి బాధ్యులు. ఇక అంతకుముందే రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో సంస్కరణలకు మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా, సీతక్క పొన్నం ప్రభాకర్‌లు సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. వీటన్నిటి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టుగా కనిపించింది. ఆకునూరి మురళి కమిషన్ మినహా మిగతా రెండు కమిటీలు ఎలాంటి కసరత్తు చేసిన దాఖలాలు లేవు. ఆకునూరి మురళి కమిషన్ సేకరించిన సమాచారానికి ఇచ్చిన ప్రతిపాదనలకి పొంతన లేదు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా అయోమయ పరిస్థితి నెలకొన్నది.

ఇక కేశవరావు కమిటీలో సభ్యులుగా ఉన్న ఆచార్య బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా ఉన్నారు. వారు ఇటీవల జాతీయ నూతన విద్యావిధానం 2020ని యధాతథంగా అమలు చేయబోతున్నట్లుగా ఒక పత్రిక ప్రకటన వచ్చింది. మరి అలాంటప్పుడు కమిటీలు ఏర్పాటు వెనుక మతలబు ఏంటో అర్థం కాదు. మరొక సభ్యుడుగా ఉన్న కడియం శ్రీహరి సీన్‌లో ఎక్కడ కనపడలేదు. ఆకునూరి మురళి ఇచ్చిన నివేదికలోని అభ్యంతరాలను ప్రస్తావిస్తూ కేశవరావు అది సరైనది కాదని, ఇలాంటి నివేదికలు ప్రభుత్వం వద్ద 12 ఉన్నాయని, అత్యుత్తమమైన దాన్ని అంతిమంగా ప్రకటిస్తామని, ఆందోళన చెందవద్దని తెల్చి చెప్పారు. అయితే మిగతా 11 నివేదికలు ఎప్పుడు బహిర్గతమవుతాయి? అసలు అవుతాయా లేదా? నిజానికి ఉన్నాయా లేదా? ఈ సంస్కరణల అమలుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? ఉంటే విద్యా సంవత్సరం ముగింపులో ఉన్నాం కదా! సెలవుల్లో పూర్తి మార్పు చేర్పులు జరిగి రాబోయే నూతన విద్యా సంవత్సరం నూతన విద్యా విధానం అమల్లోకి వస్తుందని విద్యాలోకం ఎదురుచూస్తున్నది.

ఇదిలా ఉండగా వివిధ కులాల మతాల రెసిడెన్షియల్స్‌ను ఇంటిగ్రేట్ చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే పాఠశాలకు 200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లకు 55 పాఠశాలలకు గాను 1100 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. మరోవైపు ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి వాటి సంఖ్యను పెంచబోతున్నది. మరోవైపు మండలానికి నాలుగు పాఠశాలలు ఉంటే పర్యవేక్షణ బాగుంటుందని, ఒక సీఈవో ఉంటే సరిపోతుందని ఒకరు, ప్రస్తుత పాఠశాలలను ఎత్తివేయం అని మరొకరు, ప్రతి గ్రామంలో 22 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏడు గదులతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యాలయాలను ఏర్పాటు చేసి తీరుతామని ఇంకొకరు ఎవరికి వారుగా వ్యాఖ్యానించడం, విద్యా శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి గారు ఈ గందరగోళంపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది.

రూపాయలు 35,920 కోట్లతో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్లలో కనీసం 1500 - 2000 మంది విద్యార్థులు ఉండాలన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలోని 600 మండలాలలో ఏ కొద్ది మండలాలు మినహా ఏ మండలంలో కూడా 2000 మంది ప్రభుత్వ విద్యను అందుకోవడానికి రావడం లేదు. కమిషన్ చెప్తున్న మేరకు ఆరుట్ల అనుభవం మేరకు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేసి చేయడమంటే, మబ్బును చూసి ముంత ఒలకబోయడమే. అవివేకం కూడా. కాబట్టి ప్రస్తుత సంస్కరణలు, పాలసీ ప్రస్తుతం సర్కార్ విద్య మీద ఆధారపడిన వారిని ఉద్దేశించి మాత్రమే ఉండాలి. ఎందుకంటే ప్రస్తుత ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదని, రాష్ట్ర పాఠ్యప్రణాళికలు అమలు చేయడం లేదని, మౌలిక వసతులు ఉత్తర్వుల మేరకు లేవని, సుశిక్షితులైన ఉపాధ్యాయ సిబ్బంది లేదని, వారి జీతభత్యాలు ఉత్తర్వుల మేరకు లేవని తెలిసినా అటు ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. విద్యా కమిషన్ అలాంటి పాఠశాలల ఊసేత్తలేదు. వాటి నియంత్రణ మార్గాలను ఉటంకించలేదు. అంటే ఆయా పాఠశాలలను యధాతథంగా, ఇష్టరాజ్యంగా కొనసాగించాలన్నదే విద్యా కమిషన్ అభిమతంగా మనకు కనబడుతున్నది. కనుక అక్కడ నుండి కమిషన్ పేర్కొన్న ఇంటిగ్రేటెడ్‌కు గానీ, పబ్లిక్ స్కూళ్ళకు గానీ విద్యార్థులు రారని, రాకూడదని నిర్ణయానికి వచ్చినట్టున్నారు. కనుక కమిషన్ పేర్కొన్న ప్రైవేటు మినహా వివిధ యాజమాన్యాలను ఒక్క గొడుగు కిందికి తేవడం, లేదా సర్కారీ విద్యను నమ్ముకున్న లేదా ఆధారపడిన వారి కోసం మాత్రమే ప్రణాళికలు వేయడం శ్రేయస్కరం.

1100 కోట్లు కేటాయించిన యంగ్ ఇండియా స్కూళ్లు అయినా, 35920 కోట్లు కేటాయించవలసిన తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు అయినా అనాదిగా ప్రభుత్వ విద్యకు గ్రామీణ ప్రాంతాల్లో ఏకైక దిక్కుగా ఉన్న స్థానిక సంస్థల పాఠశాలలకు గండి కొట్టడమే అవుతుంది. అంటే వాటిని మూసివేయాలనే కుట్ర ఇక్కడ స్పష్టంగా దాగి ఉన్నది.

మంచి చేయాలనుకుంటే ప్రస్తుతం ఉన్న పాఠశాలలను మాత్రమే అప్ గ్రేడ్ చేయాలి. ఒకే గ్రామ పంచాయితీ పరిధిలోని, ఒకే ప్రాంగణంలోని బడులను విలీనం చేయాలి. జీరో స్కూళ్ళు, 20 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలను హేతుబద్ధీకరణ చేయడం ద్వారా టీచర్ల నిష్పత్తిని 1:15 లేదా 1:10 కి తగ్గించి నాణ్యమైన విద్య కోసం ప్రయత్నించవచ్చు. అలా మూసివేసిన పాఠశాలలను ఎప్పటికైనా పునరుద్ధరించుకునే వెసులుబాటు ఉండాలి. ప్రభుత్వం ప్రస్తుత గందరగోళంపై స్పష్టత ఇవ్వకపోతే ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగి, అయోమయానికి గురయ్యే ప్రజలు ప్రైవేటు వైపుగా వెళ్లే ప్రమాదం ఉన్నది. కమిషన్ ప్రస్తుత నివేదికను డ్రాఫ్ట్‌గా మాత్రమే పరిగణించి సమాజ డిమాండ్లకు అనుగుణంగా మార్పులు చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలి. తద్వారా కమీషన్ ఏర్పాటైన తొలినాళ్లలో కమిషన్ పై, కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి పై ఉన్న విశ్వసనీయతను తిరిగి పొందాలి. జాతీయ నూతన విద్యావిధానం మీద ఇలాగే విమర్శలు రావడం, ఆ పాలసీ నేటివరకు ఎక్కడ అమలుకు నోచుకోకపోవడం అనే దానిని గమనంలోకి తీసుకుంటే ఈ పాలసీ ఎలా వృథాగా పోయే ప్రమాదం ఉన్నది. తెలంగాణ స్వపరిపాలన ఏర్పాటైన నుండి అస్తిత్వ విద్యా సంస్కరణల కోసం సమాజం ఎదురుచూస్తున్నది. కనుక భేషజాలకు పోకుండా మళ్ళీ అందరితో సంప్రదించి, వారి వారి అభ్యంతరాలను, ఆలోచనలు క్రోడీకరించి మెరుగైన పాలసీ చేయవలసిన ఆవశ్యకత నేటి పరిస్థితుల్లో తప్పక కనిపిస్తున్నది. ఏం జరుగుతుందో చూడవలసిందే.



**విద్యను** కొత్తపుంతలు తొక్కించాలని ఆకునూరి మురళి నేతృత్వంలో వి ద్యా కమిషన్ ఏర్పాటు ఒకవైపు జరుగగా, తెలంగాణ నూతన విద్యా విధానం పేరిట మరో కమిటీ ఏర్పా టయింది. దీనిలోని ఒక ఉప కమి టీ ఆకునూరి మురళి బాధ్యులు. ఇక అంతకుముందే రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో సంస్కరణలకు మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా, సీతక్క పొన్నం ప్రభాకర్‌లు సభ్యులుగా మ ంత్రివర్గ ఉప సంఘాన్ని నియమిం చింది. వీటన్నిటి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టుగా కనిపించింది. ఆకునూరి మురళి కమిషన్ మి నహా మిగతా రెండు కమిటీలు ఎలాంటి కసరత్తు చేసిన దాఖ లా లు లేవు.



**దాసరి శ్రీధర్**
LFLHM
MPPS Eradapally
Mandal:
Shankarapatnam

## మండల మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక

**వాస్తవం : ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల మున్నూరు కాపు కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు బొప్ప నర్సయ్య తెలిపారు. ఉపాధ్యక్షులుగా కుక్కల దేవేందర్, మెంగని శ్రీని వాస్ ప్రధాన కార్యదర్శి తోట ధర్మేందర్, కోశాధికారి ఆది లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి మెంగని మనోహర్, నాయకులు మెంగని రాజు శీలం స్వామి, మల్లేశం,శ్రీధర్ రాజు, ఎల్లం, శ్రీనివాస్, రాములు, సుధాకర్, శంకర్, సత్యం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

**వాస్తవం : వేములవాడ**

సామాజిక సంఘసంస్కర్త, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 129 వ వర్ధంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర ఫోటోకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహిళలు, దళితులు, శూద్రులు చదువు పొందకూడదనే కఠినమైన సామాజిక ఆంక్షలు ఉన్న కాలంలో వాటన్నింటిని సావిత్రిబాయి పూలే ఛేదించి విద్య మాత్రమే విముక్తికి మార్గమని నిరూపించిన ధైర్య శాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు దుర్శెట్టి లక్ష్మీ నారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల పాల్గొన్నారు.



# నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి

**●ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి**
**●రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి**
**●రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత– పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పి ఆర్, ఆర్ అండ్ బి, బీసీ సంక్షేమ శాఖ, డీటీసీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర



సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్‌లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు. ఈపరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసంతో
# పరీక్షలకు సన్నద్ధం కావాలి

**ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి విష్ణువర్ధన్**

వాస్తవం, హుస్నాబాద్

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసినప్పుడే చక్కటి ఫలితాలు సాధిస్తారని ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి విష్ణువర్ధన్ అన్నారు. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రీన్ టైమ్ టు ఎగ్జామ్ టైం పేరుతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఒత్తిడికి గురి కాకుండా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి 500 మందికి ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి విష్ణువర్ధన్ ,జనగామ మురళీధర్ రావు , ముఖ్య వక్తగా ఉమాపతి , ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్, సిద్దిపేట జిల్లా కన్వీనర్ సాపుల ఆదిత్య , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 1949 జులై 9న ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు గత 77 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో నిత్యం విద్యార్థుల్లో, యువతలో దేశభక్తిని సామాజిక స్పృహను నేర్పుతూ చుట్టూ ఉన్న సమాజానికి సేవ చేయాలనే ఆలోచనలను పెంపొందించడానికై కృషి చేస్తుందన్నారు. అనేక విద్యారంగ సమస్యలపై పోరాడుతూనే సమాజానికై గళం విప్పుతూనే కేవలం ఆందోళన కార్యక్రమాలు కాకుండా అనేక సేవా కార్యక్రమాలతో ముందుకు పోతున్నామని చెప్పారు. విద్యార్థులంతా పదవ తరగతి పరీక్షలు



పుస్తకంలో ఒక పేజీ లాంటివి అని, ఎవరూ కూడా ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధమై పరీక్షలు రాసి తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యాలకు, మన ప్రాంతానికి మంచి పేరు తెచ్చే విధంగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి వెంట నిత్యం ఏబీవీపీ ఉంటుందని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ విభాగ్ సంఘటన మంత్రి లక్ష్మణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాహుల్, నగర కార్యదర్శి చరణ్, ఉపాధ్యక్షులు రాజు అంజి, మహిళా కన్వీనర్ శిరీష, అశ్విని పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ
# టీకాలు వేయించాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-మర్రిగడ్డ గ్రామంలో పశువులకు టీకాల పంపిణీ**






వాస్తవం : చందుర్తి

పశువుల సంరక్షణకు పెంపకందారులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాల కేంద్రం ఆవరణలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ....రోగాల బారిన పడిన పాడి పశువులు పాలు తక్కువ ఇస్తాయని వివరించారు. పాలు, పాల ఎగుమతులపై ఆ ప్రభావం పడుతుందని స్పష్టం చేశారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. ఆ రోగాల బారి నుంచి తమ జీవాలను రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ దూది మనీషా, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీఓ రాధ, పశు వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# కాటమయ్య సేఫ్టీ మోకుల పంపిణీ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం నర్సింగాపూర్ గౌడ సంఘం సభ్యులకు జిల్లా గౌడ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక సభ్యులు బైరగోని రమేష్ గౌడ్,సలహాదారు సంపునూరి మల్లేశం గౌడ్,సర్పంచ్ మరాటి మల్లీక్ ఎక్సైజ్ సిఐ రాజశేఖర్ రావు,ఎస్సై రవి ల ఆధ్వర్యంలో నర్సింగాపూర్, మూడపల్లి, అనంతపల్లి గ్రామాల గీతా కార్మికుల సహకారం సంఘ సభ్యులకు శిక్షణ ఇచ్చి తదుపరి మంగళవారం సేఫ్టీ మోకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గీతా కార్మిక వృత్తితో ఎవరు ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి గత పది సంవత్సరాలుగా బుర్ర వెంకటేశం గౌడ్ ప్రభుత్వ కార్యదర్శి, ఎక్సైజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి ఎనలేనిదని కొనియాడారు. అదే విధంగా ప్రభుత్వం గీతా కార్మికులకు బకాయి పడిన ఎక్స్ గ్రేషియా నిధులను విడుదల చేసి వారిని ఆదుకోవాలని గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ రాజశేఖర్ రావు, ఎస్ ఐ రవి , జిల్లా గౌడ సంక్షేమ సంఘం సలహాదారు సంపునూరి మల్లేశం గౌడ్, కార్య నిర్వాహక సభ్యులు బైరగోని రమేష్ గౌడ్,సర్పంచ్ మరాటి మల్లిక్, ట్రైనర్స్ తోడేటి జితేందర్ గౌడ్,కాటా రవీందర్ గౌడ్,గుర్రం శ్రీనివాస్ గౌడ్,మాజీ గౌడ సంఘం అధ్యక్షులు సంపనూరి మురళి గౌడ్,మెరుపుల రాజేశం గౌడ్, గుర్రం దేవగౌడ్,వంగ లచ్చయ్య,దేవయ్య,మల్లేశం, సాగర్,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి నాగుల రాముగౌడ్ చేరిక



వాస్తవం : వేములవాడ

కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా కీలకంగా పని చేస్తున్న నాగుల రాము గౌడ్ ఇటీవల 27వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే.కాగా కాంగ్రెస్ పార్టీనీ వీడి మంగళవారం వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాముగౌడ్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోక కాలయాపన చేస్తుందన్నారు.అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని పార్టీలో చేరానని తెలిపారు. రాబోయే రోజుల్లో అధికారం లోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజానందరావు,నరాల దేవేందర్,మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, నాయకులు పెద్ది రాజు,రాంపెల్లి రాంబాబు,మెండె రాజు,మణికంఠ,హరీష్,శివ,తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్

పరీక్ష సామాగ్రి పంపిణీ



వాస్తవం : చందుర్తి

ఈ నెల14 నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ సూచిం చారు. చందుర్తి మండలం చందుర్తి, మల్యాల గ్రామాల తో పాటు పలు గ్రామాల్లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్ తో పాటు 6 రకాల విద్యా సామాగ్రి ని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యా త నవీన్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో చదువుతు న్న విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత స్థానాల కు చేరుకోవచ్చని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే ఉపా ధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని ప్రోత్సహించాలని కోరారు. కొన్ని గ్రామాల్లో ప్రస్తుతం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని,భవిష్యత్తులో ఈ సంఖ్య పెరగడానికి ఉపాధ్యా యులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయా లని తెలిపారు. రానున్న రోజుల్లో పాఠశాలలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకు రావడానికి గ్రామ ప్రజలు అం దరు సహకరించాలని కోరారు. పాఠశాలలో ఉన్న సమ స్యలను గుర్తించి వాటిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని న్యాత నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఓరు గంటి విజయ్ కుమార్,రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షులు చింతపటి రామస్వామి, జిల్లా నాయకులు గొట్టె ప్రభాకర్,చందుర్తి సర్పంచ్ పులి సత్యం, ఆశిరెడ్డి పల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం, బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శ రాము లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,శ్రీనివాస్,ఉప సర్పంచ్ లు బత్తుల క్రాంతి,పల్లపు ఇసాక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రసాద్,వెంకటేష్,చంద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్థులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచులకు మార్గదర్శకాలు ఎంపీడీవో



వాస్తవం : లక్ష్మణ చందా

మంగళవారం లక్ష్మణ్ చాందా మండలంలోని మండల పరి షత్ కార్యాలయంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక-99 రోజుల ప్రణాళికలో భాగంగా సమస్త సర్పంచులకు సమావేశం నిర్వహించిన రాధా రాథోడ్ ఎంపీడీవో. ఇట్టి సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో పారిశుద్ధ పనులు, తాగునీటి సమస్య, శిథిల వ్యవస్థలో ఉన్న భవనాలను కూల్చివేయుటకు జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలని,అలాగే అంగన్వాడి భవనాలు ప్రభుత్వ పాఠశాలలు రోడ్డు మరమ్మతులను గుర్తించి నివేదిక అందించాలని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలియజేయడం జరిగింది.

వార్డు సభ్యులకు

## రెండో విడత శిక్షణ ప్రారంభం



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని 12 గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో అడ్డూరి బాబు,ఎంపీఓ వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీల నుంచి వార్డు సభ్యులు భారీగా హాజరయ్యారు.మొదటి రోజు నిర్వహించిన శిక్షణలో పంచాయతీరాజ్ చట్టం--2018 పై సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీలు నిర్వహించవలసిన విధులు, బాధ్యతలు,పరిపాలనా వ్యవహారాలు, స్థానిక సంస్థల నిర్వహణ,గ్రామ స్థాయి అభివృద్ధి ప్రణాళికలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విధానం వంటి అంశాలపై వివరంగా శిక్షణ ఇచ్చారు.టీఓటీ శిక్షకులు డి రాజశేఖర్,పి శ్రీనివాస్,ఏ మహేష్,బి దేవేందర్ రెడ్డి శిక్షణ తరగతులను నిర్వహించి వార్డు సభ్యులకు పలు సూచనలు అందించారు.గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని,ఈ శిక్షణ ద్వారా వారి పరిపాలనా సామర్థ్యం పెరుగుతుందని అధికారులు తెలిపారు.

కాటారం పీహెచ్‌సీలో

## గురువారం ప్రత్యేక వైద్య శిబిరం

వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 12న గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక తెలిపారు.మంగళవా రం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ శిబిరంలో వివిధ విభాగాల కు చెందిన ని పుణ వైద్యులు సేవలు అందించ నున్నట్లు పేర్కొన్నారు. స్త్రీల వైద్య నిపుణులు,ఎముకల వైద్య నిపుణులు, నేత్ర వైద్య నిపు ణులు,పిల్లల వైద్య నిపుణులు,దంత వైద్య నిపుణులు,జనరల్ ఫిజిషియన్ వైద్యులు పాల్గొని ప్ర త్యేక వైద్య పరీక్షలు నిర్వ హించనున్నారు.మండలంలోని అనా రోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు.

# బాధిత కుటుంబానికి పోలీసుల చేయూత

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మంజుల శేఖ ర్ రజిత దంపతుల పూరి గుడిసె సోమవారం ప్రమాద వశాత్తు అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో గుడిసెలో ఉన్న సామగ్రి మొత్తం కాలిపోవడంతో ఆ కుటుంబం నిరాశ్రయులైంది. ఈ సంఘటన తెలుసుకున్న చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు, ఎస్ఐ జిల్లెల రమేష్ మంగ ళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధితులకు 25 కిలోల బియ్యం, వంట సామగ్రి, వంట పాత్రలు, దుప్పట్లు అందజేశారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు సేవా భావంతో ముందుకు రావడంతో మండల ప్రజలు పోలీసుల సేవను అభినందిస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె దగ్ధమై ఇంట్లోని వస్తువులన్నీ బూడిదయ్యాయి. పోలీసుల సేవా భావాన్ని చూసి ఆ నిరుపేద కుటుంబానికి సహాయం చేసేందుకు పలువురు ముందుకు వస్తున్నారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు, పోలీసులు ప్రజలకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



పాడైపోయిన విద్యుత్ వైర్లు వెంటనే మార్చుకోవాలని, ఇంటి వద్ద వంట చేసే సమయంలో జాగ్రత్తగా ఉం డాలని, పిల్లలు మాచిస్ లేదా అగ్ని సంబంధిత వస్తు వులతో ఆడకుండా చూడాలని, గడ్డి గూళ్లు, చెత్త వంటి సులభంగా మంటలు పట్టే వస్తువులను ఇంటి దగ్గర నిల్వ చేయకూడదని, ఎక్కడైనా అగ్ని ప్రమాదం గమనిం చిన వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వా లని, వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండా లని పోలీసులు సూచించారు.

# శంకరపట్నంలో బిజెపి ప్రశిక్షణ మహాభియాన్

శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలంలోని లక్ష్మీప్రసన్న గార్డెన్‌లో మంగళవారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశి క్షణ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా శంకర పట్నం, మానకొండూర్, తిమ్మాపూర్ మండలాల బిజెపి ముఖ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షు డు గంగాడి కృష్ణారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి సారధ్యంలో దేశం ప్రపంచ దేశాలకు దీక్షిత్ గా మారిందని బిజెపి అంటే ధర్మానికి న్యాయానికి క్రమశిక్షణకు మారుపేరని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చా రు. 24 గంటలు శిక్షణలో భాగంగా పలువురు వక్తలు హాజరై బిజెపి చరిత్ర-వికాసం, సైద్ధాంతిక భూమిక, మన కార్యపద్ధతి, కార్య విస్తరణ, బూత్ నిర్వహణ, మన్ కీ బాత్, అంత్యోదయ ద్వారా సంతృప్తత, సోషల్ మీడియా వంటి అంశములపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం





లో బిజెపి జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి, రంగు భాస్కరచారి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, గు గ్రాల వెంకటరెడ్డి అలివేలు సమ్మిరెడ్డి, నాంపెల్లి శ్రీనివాస్, దండు కొమురయ్య, బిజెపి మండల అధ్యక్షులు ఎనుగు ల అనిల్, కంది రాజిరెడ్డి, సుగుర్తి జగదీశ్వర చారి, సర్పం చులు, ఉప సర్పంచులు, నాయకులు, బుతుస్థాయి అధ్యక్షు లు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారంతో ప్రమాదంలో విద్యార్థుల భవిష్యత్తు

అనుమతులు లేని పాఠశాలలపై సమాచారం అందించాలి

ఎంఈఓ శంకర్ రాథోడ్

వాస్తవం : రాజేంద్రనగర్

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుర్తింపు ఉందని తప్పుడు ప్రచారంతో కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు వి ద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయి. తల్లిదం డ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తూ మోసం చేస్తున్నాయి. 8వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉన్నా తప్పుడు పత్రాలను చూపి యదేచ్ఛగా హై స్కూల్ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తు న్నాయి. 9,10 తరగతులు నడుపుతూ చివరకు పరీక్షలకు అను మతి లేకపోవడంతో విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అవు తున్న ఘటనలు కోకొల్లలు. ఇలా మోసం చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే అనుమతులు లేకుండా మోసం చేస్తున్న పాఠశాలల సమాచారం అందించాలని రాజేంద్రనగర్ మండల ఎంఈఓ శం కర్ రాథోడ్ ప్రజలకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం తన కార్యాలయంలో వివరిస్తూ... రాజేంద్రనగర్ మండల పరిధిలో కొన్ని ప్రైవేట్ పా ఠశాలలు తప్పుడు ప్రచారంతో తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తు న్నాయని అన్నారు. అలాంటి విద్యా సంస్థలపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో రీసోనెన్స్ స్కూల్, శ్రీ విద్యా స్కూల్, షైన్ ఇస్లామిక్ స్కూల్, ఇన్నైట్ ఇంటర్నే షనల్ స్కూల్ అనే పాఠశాలలు సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రవేశాలు తీసుకుంటున్న




ట్లుగా గుర్తించామన్నారు. ఈ పాఠశాలలు సిబిఎస్ఈ బోర్డుకు అనుబంధంగా ఉందని లేదా సీబీఎస్ఈ పాఠ్యప్రణాళిక ఉందని తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నాయని వెల్లడించారు. అయితే రాజేంద్రనగర్ మండలంలో ప్రస్తుతం అనుమతి పొందిన 12 సీ బీఎస్ఈ పాఠశాలలు మాత్రమే ఉన్నాయని సూచించారు. మిగిలి న పాఠశాలలు స్టేట్ సిలబస్ ప్రకారం మాత్రమే నడుస్తున్నాయని పేర్కొన్నారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రభు త్వ అనుమతి పొందిన పాఠశాలలో మాత్రమే అడ్మిషన్ తీసుకో వాలని కోరారు. సీబీఎస్ఈ అనుమతి పొందిన పాఠశాలలు భార తీయ విద్యా భవన్ విద్యాశ్రమం, ఆలివ్ మౌంట్ గ్లోబల్ స్కూల్, మహేష్ విద్యా భవన్, బ్రిగేడ్ పబ్లిక్ స్కూల్, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎడిఫై వరల్డ్ స్కూల్, లోటస్ నేషనల్ స్కూల్, గేట్వే ఇంటర్నేషనల్ స్కూల్, సాలిటర్ గ్లోబల్ స్కూల్ ఉప్పరపల్లి, గ్రీన్ విచ్ అకాడమీ-క్యా బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, సాలిటర్ గ్లోబల్ స్కూల్ కాటేదాన్, కేంద్రీయ విద్యాలయ పాఠశాలలు మాత్రమే సీబీఎస్ఈ గుర్తింపు పొంది ఉన్నాయని తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# సావిత్రిబాయి పూలే వర్ధంతి



వాస్తవం : చందుర్తి

కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సామాజిక సంఘసంస్కర్త, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే129వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే-సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కులవివక్ష, బాల్య వివా హాలను నివారించి చదువులకు స్వేచ్ఛ కల్పించిన మ హాత్మ జ్యోతిరావు పూలే- సావిత్రిబాయి పూలేలు మ హనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వా మి, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టె ప్రభాకర్, చందుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, బీసీ జాతీయ సంక్షేమ సంఘం జి ల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాలను

# పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వాస్తవం : దౌల్తాబాద్

గ్రామ ప్రజలు తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరి శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ దుర్గేష్ సూచించా రు. మంగళవారం దౌల్తాబాద్ మండలం దీపాయంప ల్లి గ్రామంలో మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్‌చల్లిం చే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గేష్ మాట్లా డుతూ గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేం దుకు గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేక చర్యలు తీ సుకుంటున్నామని చెప్పారు. మురికి కాలువలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా దుర్వాసనలు తగ్గడంతో పాటువ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ప్రజలు కూడా చె త్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బండికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మస్కూరి శ్రీశైలం, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బం ది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేని టాక్టర్లు పట్టివేత

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో ఎటువంటి ప్రభుత్వ అను మతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించడానికి వెళ్లిన రెండు ట్రాక్టర్లను సింగారం గ్రామ వాగులో ప ట్టుకొని రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసులు కేసు నమోదు చేసినారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై తెలిపినారు. ఎవ రైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారిపై చట్టపరమైన చర్య లు తీసుకోబడును అని తెలిపారు.

# రైతుకు అదనపు ఆదాయ వనరు పాడి సంపద

మంత్రి పొన్నం ప్రభాకర్

వాస్తవం : హుస్నాబాద్



రైతులు అప్పుల ఊబిలో పడిపోకుండా, కష్టకాలంలో అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడేది పాడి సంపద అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పోతారం (ఎస్) గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు వేసే ఎఫ్ ఎండి (ఫుట్ అండ్ మౌత్ డిసీస్) టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పక్షాన పశుసంపద పెంచడానికి వ్యాధులు నివారించడంలో భాగంగా ప్రతి 6 నెలలకు ఒకసారి ఈ టీకాలు ఉచితంగా వేస్తారని తెలియజేశారు.వ్యవసాయానికి అనుబంధంగా ఆవులు పెంచే కార్యక్రమం అనాదికాలం నుంచి ఉందని చెప్పారు. అందరికీ మంచి ఆరోగ్యాన్ని ఇచ్చే పాల ఉత్పత్తి పెంచడానికి రైతులంతా పాడి సంపద పెంచాలని, తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం బర్రెలు,ఆవులు కొనుగోలు చేయడానికి సహకరిస్తుందన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని దీనిలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పశు వైద్యశాల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలానికి గోదావరి జలాలు

ఆనందం వ్యక్తం చేసిన రైతులు

వాస్తవం : చందుర్తి



ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా చందుర్తి మండలానికి గోదావరి జలాలు చేరడంతో రైతులు ఆనంద వ్యక్తం చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎత్తిపోతల ద్వారా చందుర్తి మండలం జోగాపూర్ సంపు హౌస్ కి గోదావరి జలాలు చేరడంతో రిజర్వాయర్ లు నీరుతో నింపుతున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వారం రోజుల ముందుగానే ఎగువ ప్రాంతానికి జలాలు చేరుతున్నాయి.ఈ జలాలతో చందుర్తి, రుద్రంగి మండలాల పరిధిలోని పంట పొలాలకు సాగునీరు అందనుంది.వేసవి కాలం ప్రారంభానికి ముందే పంట పొలాలకు నీళ్ళు రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.చందుర్తి మండలానికి గోదావరి జలాలు చేరడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టె ప్రభాకర్,ముస్కు ముకుంద రెడ్డి,కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జి న్యాత నవీన్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరి కొత్తపల్లి చెరువులను

# సందర్శించిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు

మా ఊరు చెరువులని కాపాడాలని

వేడుకున్న స్థానిక రైతులు

వాస్తవం : మాడుగుల






రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం గిరి కొత్తపల్లి గ్రామంలో ఉన్న తుమ్మలగుంట చెరువును ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారు.మా డుగుల తాసిల్దార్ ప్రేమ్ సాగర్,ఇరిగేషన్ డి ఈ సమ్మ య్య, ఏఈ మహేష్,సర్వేయర్లు చెరువును సందర్శించి చెరువు మ్యాపులను పరిశీలించారు.పరిశీలిస్తుండగానే చెరువు భూమి మాది అంటూ మంత్రి మధుసూదన్ రావు,మంత్రి వెంకట్రావు, మంత్రి శ్యామ్ రావు తదితరులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. చెరువు అని రికార్డు చేస్తే బాగుండదు అంటూ అధికారుల వైపు ఏలెత్తి వార్నింగ్ ఇచ్చారు. దీంతో అధికారులకు వారికి వాగ్వివాదం చోటు చేసుకుంది.నా పేరు మీద పట్టా ఉందని చెరువు తామే కట్టామని మంత్రి మధు సూదన్ రావు,వెంకట్రావు అధికారులతో వాదిస్తుండగా స్థానిక రైతులు మాత్రం మా తాతల ముత్తాతల నుంచి చెరువు ఉందని రైతులు అధికారులకు వివరించారు. కె సిఆర్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ కింద చెరువులు అభివృద్ధి చేయడం జరిగిందని రైతులు అధికారులకు వివరించారు. చెరువు లేకపోతే స్థాని కంగా ఇబ్బంది అవుతుందని రైతులు అధికారులతో మొరపెట్టుకున్నారు. చెరువు చెరువు తీరగానే ఉంచాలని రైతులు విజ్ఞప్తి చేశారు.మంత్రి మధుసూదన్ రావు,మంత్రి వెంకట్రావు,మంత్రి శ్యామ్ రావు చెరువు ఉన్నట్లు అధికారులకు రిపోర్ట్ యుద్దని ఒత్తిడి చేశారు.తాము కోర్టులోనే తేల్చుకుంటామని అధికారులను బెదిరించే ప్రయత్నం చేశారు. దీంతో అధికారులు మీ ఇష్టం వచ్చిన పని చేసుకోమని అధికారులు స్పష్టం చేశారు. సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఈ చెరువులను అభివృద్ధి చేస్తుందని అధికారులు పేర్కొన్నారు.చెరువులు,కుంటలు అమ్మడం కొనడం నేరమని అధికారులు స్పష్టం చేశారు. ఇక్కడ ఉన్నది యధా విధిగా రిపోర్టు ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు పేర్కొన్నారు. 244&245 సర్వే నెంబర్లో గల గిరి కొత్తపెల్లి చెరువులను కాపాడాలని గ్రామ ప్రజలు రైతులు సంబంధిత అధికారులను వేడుకున్నారు.

# పశువులకు టీకాలు వేయించాలి

మండల పశువైద్యాధికారి పరుశరాములు



వాస్తవం : దౌల్తాబాద్

పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి పరుశరాములు సూచించారు.మంగళవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో పశువులకు టీకాలు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధులను నివారించడానికి ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. 86 గేదెలు, 38 ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, పశు వైద్య సిబ్బంది సుదర్శన్ పాణి,నర్సింలు,సామయ్య,శిల్ప,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పోషకాహారం పై

# ప్రత్యేక శ్రద్ధ చూపాలి

సర్పంచ్ అనురాధ రమేష్



వాస్తవం : దౌల్తాబాద్

తల్లిదండ్రులు పిల్లల పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధచూపాలని సర్పంచ్ అనురాధ రమేష్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అంగన్వాడీ-3 కేంద్రంలో నిర్వహించిన చిన్నారుల అన్నప్రాసన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.పిల్లలకు పోషకాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక అభివృద్ధి మెరుగుపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రతాపల్లిలో గాలికుంటు వ్యాధి

# నివారణ టీకాల శిబిరం

వాస్తవం : కాటారం



కాటారం మండలంలోని గుండ్రతాపల్లి గ్రామంలో గా లికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతను రైతులు,పశుపోషకులకు వివరించారు. మం డల పశు వైద్యాధికారి డాక్టర్ జి.ర మేష్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ శిబిరంలో పశు వైద్యాధికారులు డాక్టర్ జి.రమే ష్,డాక్టర్ ధీరజ్ పాల్గొన్నారు.పశు వైద్య సహాయకులు తుం గల రాజశేఖర్,సుల్తానా బేగం సేవలందించారు.మొ త్తం 75 గేదెలు, ఇతర పశువులకు టీకాలు వేశారు.గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్విని యో గం చేసుకున్నారు.

# పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చాలి

మాస్టర్ జి, రాజ్యాంగం అంజన్న,జింక శ్రీధర్

వాస్తవం : వేములవాడ



తెలంగాణ రాష్ట్రంలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు,అలాగే పై చదువుల్లో కూడా భారత రాజ్యాంగాన్ని ప్రత్యేక సబ్జెక్టుగా పాఠ్యాంశాలలో చేర్చాలని జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం , విశ్వజన కళామండలి విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.ఈ డిమాండ్‌తో ప్రారంభించిన పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగం రథయాత్ర 13న జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న కెవిపిఎస్, బహుజన సేన ,వివిధ ప్రజా సంఘాల నాయకులు రథయాత్ర బృందాన్ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చి ప్రజలందరికీ రాజ్యాంగం గురించి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించి తమ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ పరిశీలిస్తామని తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్చరల్ కమాండర్ మాస్టర్ జి, రాజ్యాంగం అంజన్న, జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్తేరు రాణి,సలహాదారులు వై.అలెగ్జాండర్ ప్రభు, బాలస్వామి,ఉపాధ్యక్షురాలు యాదక్క,రాబర్ట్,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు,బహుజన సేన వ్యవస్థాపకులు జింక శ్రీధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

శంకరపట్నం : వాస్తవం




శంకరపట్నం మండలం మెట్ పల్లి రైతు వేదికలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్( ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్) పథకం కింద ఎంపిక చేయబడిన రైతులకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు వాడి తక్కువ ఖర్చుతో నేల ఆరోగ్యాన్ని పరి రక్షించాలని సూచించారు. భవిష్యత్తులో రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై శిక్షణ, శాస్త్రవేత్తల చే అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి గ్రామ సర్పంచ్ కుమార స్వామి, ఏ ఈ లు – తిరుపతి, కీర్తన, ఉప సర్పంచ్ – సుభాష్ రెడ్డి, కవ్వ పద్మ, మొలంగూర్, మెట్ పల్లి, లింగాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.


# కార్యకర్తలకు వెన్నుదన్నుగా బీఆర్ఎస్

**చెట్టి గారి నరేందర్ రావు**

**వాస్తవం : రాజేంద్రనగర్**



కష్టపడి పనిచేసే కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి వారికి సముచిత స్థానం కల్పించడమే బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేకత అని హైదర్గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేట్టిగారి నరేందర్రావు (చిన్న) అన్నారు. రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు హైదర్గూడా డివిజన్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా కే. రామాచారి నియమితులైనట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ..పార్టీ అధిష్టానం నాపై నమ్మకంతో పదవి అప్పజెప్పినం దుకు అందుకు అనుగుణంగా కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. బిసి వర్గాలను పార్టీ పరంగా సమకూర్చే పదవులు, బాధ్యతలపై ఐక్యమత్యంగా ముందుకు వెళ్తామన్నారు. అంతేకాకుండా పార్టీ అధిష్టానం సూచించిన మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటిస్తామని పేర్కొన్నారు. అధికార పార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాల అమలుకు పోరాటం చేస్తామన్నారు.




చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలకు

# అంగన్వాడీలదే కీలకపాత్ర



వాస్తవం :మాడుగుల

మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య,ఉప సర్పంచ్ గాదెమోని దళపతి గౌడ్ పర్యవేక్షించారు విద్యార్థులు రోజు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలాచూడాలని,సుచి,శుభ్రత గల భోజనం అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలకు అంగన్వాడీల అందించే పోషకలున్న ఆహారం పిల్లలకు కీలక పాత్ర పోషిస్తుందని బాలింతలు కూడా ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు అనంతరం సర్పంచ్ రెండు కేంద్రలలోని విద్యార్థులకు బిస్కెట్ పాకెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పల్లెటి రాములు,కాంగ్రెస్ నాయకులు బొడ్డు శంకర్,సయ్యద్ సలీం, జవాజి కాటం గౌడ్,బొలెమోని శ్రీకాంత్, బద్ధి రమేష్ మహిముద్,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువుల కొట్టం బఫరట వందల షట్టర్లు బఫర్ కావ?

కక్ష కట్టి కూల్చిన అధికారులు



వాస్తవం : ఆందోల్

పశువుల కోసం కట్టుకుంటున్న బేస్మెంట్ బఫర్ జోన్లకు వచ్చిందట పక్కనే ఉన్న 100 ల షట్టర్లు బఫర్లకి రావా అని ప్రజలనుకుంటున్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో పశువుల కోసం కట్టుకుంటున్న బేస్మెంట్ను అధికారులు కూల్చేశారు. అదే పక్కనే ఉన్న ఉన్న వందలాది షట్టర్లు అధికారులకు కనబడడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. బఫర్ జోన్‌లోకి వచ్చిన పశువుల కొట్టం అగ్రికల్చర్ కిందకే వస్తుందని అధికారులకు తెలియదా అని పలువురు విమర్శిస్తున్నారు.సామాన్యులకు ఒక న్యాయం గొప్ప వారికి ఒక న్యాయమా అని వారు అనుకుంటున్నారు.వారం క్రితమే పక్కనే ఒక పెద్ద షోరూం ఓపెనింగ్ అయింది దాన్ని ఏం చేయలేని అధికారులు ఈ పశువుల కొట్టం మీదనే పడ్డారు . షోరూమ్ వాళ్ళు ఇచ్చిన ముడుపులకు కక్కుర్తి పడుతున్నారనివారు అంటున్నారు.ఏది ఏమైనా అధికారులకు సామాన్యులకు ఒక న్యాయం పెద్దవారికి ఒక న్యాయం చేస్తారని వారు అనుకుంటున్నారు.

